# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన** **తేదీ.11-09-2025.**

**పోలీస్ సిబ్బందికి కోసం తయారు చేసిన హెల్త్ ఫస్ట్ 1991 యాప్ ను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి.ఎస్.గారు.**

సమాజంలో పోలీస్ పాత్ర చాలా కీలకమైనది. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ కీలకంగా వ్యవహరిస్తారు. ఈ క్రమంలో సరైన సమయం లేకుండా పని ఒత్తిడి లో ఉండటం వలన ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతుంటారు, ఆరోగ్య భద్రత లో అన్ని వ్యాదులకు చికిత్స అందకపోవడం మరియు వారి కుటుంబ సభ్యుల అనారోగ్య బారిన కూడా వారికి కూడా సరైన చికిత్స చేయించడానికి చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. ఈ క్రమంలో 1991 బ్యాచ్ అధికారులు గడిచిన వారి 34 సంవత్సరాల సర్వీస్ కాలంలో పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరంగా పడుతున్న బాధలను కష్టాలను గమనించి పోలీసులు మరియు పోలీస్ కుటుంబాలకు ఆరోగ్య పరంగా ఉపయోగపడేలా ఏదైనా చేయాలానే మరియు పోలీసులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న వైద్యపరమైన భారాన్ని తగ్గించాలనే సదుద్దేశంతో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ పి ఎస్. గారి సూచనలతో 1991 బ్యాచ్ అధికారులు నగరంలోని ప్రముఖ డాక్టర్లను కలిసి పోలీస్ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డాక్టర్లకు అవగాహన కల్పించడం జరిగింది.

నగరంలోని 26 ప్రముఖ హాస్పిటల్స్ వారు న్యూరాలజిస్ట్, అలెర్జీ మరియు వెర్టిగో స్పెషలిస్ట్, డయాబెటాలజిస్ట్, రేడియాలజిస్ట్, ఆర్థోపెడిక్ సర్జరీ, ENT స్పెషలిస్ట్, ప్రసూతి మరియు గైనకాలజీ, డెర్మటాలజిస్ట్ మరియు కాస్మోటాలజిస్ట్, గ్యాస్ట్రోఎంటరాలజీ, కార్డియాలజిస్ట్, పల్మోనాలజీ, గ్యాస్ట్రో & ఆంకాలజీ, లాపరోస్కోపిక్ మొదలైన 29 ప్రత్యేక విభాగాలకు చెందిన 106 మంది డాక్టర్లు స్పందించి పోలీసులు ప్రజలకు చేస్తున్న సేవలలో భాగంగా వారికీ మా వంతు సాయంగా మేము కూడా అండగా ఉంటామని పోలీస్ వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఫ్రీ కన్సల్టేషన్ మరియు వారికి చికిత్స పరంగా అయ్యే ఖర్చులో 20 నుండి 30 శాతం వరకు తగ్గింపు ఇచ్చేలా చూడటం జరుగుతుందని సహృదయంగా తెలియజేసినారు.

ఈ నేపథ్యంలో **ది.04.02.2025** తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు 1991 బ్యాచ్ కి చెందిన ఎస్సైలు ( ప్రస్తుత డి.ఎస్.పి.లు) ల ఆధ్వర్యంలో 26 ప్రముఖ హాస్పిటల్స్ మరియు 106 మంది ప్రముఖ డాక్టర్ల సహకారంతో ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి.ఎస్ గారి చేతులమీదుగా పోలీస్ హెల్త్ కార్డులను అంధించడం జరిగింది.

ఈ క్రమంలో పోలీసు యొక్క హెల్త్ విషయంలో ఒక ప్రత్యేకమైన యాప్ ను తయారు చేయాలని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ పి ఎస్. గారి సూచనల మేరకు 1991 బ్యాచ్ అదికారులు ఏలూరు జిల్లా సి.ఆర్.రెడ్డి కళాశాల అస్సిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రావి హరికృష్ణ గారి ఆద్వర్యంలో ఆ కళాశాల నందు మూడవ సంవత్సరం బి.టెక్ చదువుతున్న విధ్యార్ధులు దినేష్ కుమార్, జస్వంత్, మిధున్ చందు, భార్గవ కృష్ణ, ధనుష్ అనే విధ్యార్ధుల సహాయంతో యువర్ హెల్త్ అవర్ ప్రయారిటీ అనే నినాదంతో ఒక ప్రత్యేకమైన హెల్త్ ఫస్ట్ 1991 యాప్ ను రూపొందించడం జరిగింది. ఈ సంధర్బంగా ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి చేతుల మీదుగా హెల్త్ ఫస్ట్ 1991 యాప్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం పోలీస్ వారికి సేవ చేయాలనే సదుద్దేశంతో ముందుకు వచ్చిన సి.ఆర్.రెడ్డి కళాశాల అస్సిస్టెంట్ ప్రొఫెసర్ ను, వారి విధ్యార్ధులను, హాస్పిటల్స్ వారిని మరియు డాక్టర్లను అభినందించి దుశ్శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది.

ఈ యాప్ లో 14000 మంది పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు (భార్య/భర్త, తల్లి దండ్రులు, అత్తామామలు, పిల్లలు) వారి ఆధార్ నెంబర్ల ఆధారంగా రిజిస్టర్ చేయించుకున్నారు, ఇంకా నమోదు చేయించుకోవాల్సిన పోలీసు వారు సెక్రటరీ డి.ఎస్.పి. శ్రీ శ్రీ పి. వి. మారుతీ రావు గారిని సంప్రదించి రిజిస్టర్ అవ్వవలెను. రిజిస్టర్ చేయించుకున్న వారు ఈ యాప్ ద్వారా వారి యొక్క సమస్యపై దానికి సంబందించిన డాక్టర్ గారి వద్ధ అపాయింట్మెంట్ ను తీసుకుని మొదటి ప్రాధాన్యతా క్రమంలో చికిత్స అంధించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ..... పోలీసులు ప్రజలకు చేస్తున్న సేవలలో భాగంగా పోలీస్ వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఫ్రీ కన్సల్టేన్సీ మరియు వారికి చికిత్స పరంగా అయ్యే ఖర్చులో 20 నుండి 30 శాతం వరకు తగ్గింపు ఇచ్చేలా ముందుకు రావడం అనేది చాలా సంతోషించదగ్గ విషయం అని, ఈ విధంగా సహకరించడానికి ముందుకు వచ్చిన ప్రముఖ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ మరియు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న వైద్యపరమైన భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో నగరంలోని ప్రముఖ డాక్టర్లను కలిసి పోలీస్ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డాక్టర్లకు అవగాహన కల్పించి వారిని ఈ కార్యక్రమంలో బాగాస్వాములుగా చేయడంలో కీలకంగా వ్యవహరించిన 1991 బ్యాచ్అధికారులను ప్రత్యేకంగా అబినంధించారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, 1991 బ్యాచ్ శ్రీ పి. వి. మారుతీ రావు గారు, శ్రీ దామోదర రావు గారు, శ్రీ ఏ ఆర్ కోటేశ్వరరావు గారు, శ్రీ మెహర్ కుమార్ గారు, శ్రీ సత్యానందం గారు, శ్రీ మురళీధర్ గారు, శ్రీ వంశీధర్ గౌడ్ గారు, శ్రీ ధర్మేంద్ర గారు, శ్రీ రాజీవ్ కుమార్ గారు, శ్రీ భాస్కర్ రావు గారు , శ్రీ రఘురాం మోహన్ గారు, శ్రీ కె.టి.టి.వి.రమణా రావు గారు, శ్రీ అశోక్ కుమార్ గౌడ్ గారు, శ్రీ బాస్కర్ గారు, శ్రీ రవికాంత్ గారు, శ్రీ దనుంజయ గారు,

శ్రీ పండు శ్రీను గారు, శ్రీ సూర్య బాస్కర్ గారు, శ్రీ కిశోర్ గారు, శ్రీ శుభాకర్ గారు, 26 ప్రముఖ హాస్పిటల్స్ అధికారులు, 60 మంది ప్రముఖ డాక్టర్లు మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

@@@